


"పక్కింటి అబ్బాయి— బంగారుతండ్రి —
అహ...పక్కరూములో అబ్బాయి—బంగారు తండ్రి" అని పాటకు వరిదిద్దుకుంది కాత్యాయని మూతిలో చాద వేస్తూ.

"ఎంత మంచివాడని నమ్మకం లేకపోతే నాన్న— అదే మీ నాన్న—రూము — పరాయి మగకుర్రాడికి ఇస్తారు ?" అందామె మనస్సు.

"హబ్బ — ఎంత మంచి మనిషి కమాత్ర ఇదేం మంచి బాబూ—గదమంది ?—రూములో చేరి పదిరోజుల పొద్దయినా, చూపనంలేదు. ఎప్పుడూ పొడువద్ద గుడితలుపుల్లా తలుపులు వేసుకుని కూర్చోవాలా—"

కాత్యాయని చాదలో నీరు బిందెలో పోసి, బిందెతో, వంటింటికేసి నడిచింది.

"అతని మంచి విన్నెంచమోంటి, తలుపులు వేసుకు కూర్చుంటే పిలం."

"కాదూ" అందామె మనస్సును సమాధాన పరచలేక. బిందె వంటింట్లో దించి, పెరట్లోకి వచ్చి ఆ రూమువంక మరోక్కసారి చూసింది.

తలుపులు వేసే ఉన్నాయి !!

.... అబ్బాయ్—పొద్దెక్కకపూర్వమే — అవగా, తెల్లవదామునే లేచి, స్నానాదులు ముగించుకుని, అటు, అటూ యిటూ తప్పాడక, నీ రూములో నువ్వే తలుపులేసుకుని కూర్చోవాలి .... రాత్రి గమ్మున యింటికి చేరాలి. ఆలస్యంగా, రాకూడదు. బంధుమిత్ర—మిత్ర మిత్రులూ, స్నేహిత, హితులూ —వారి కిలకిలలు వినొద్దు. ఏ కాకిలా, బుద్ధిగా ఉంటానన్నావు కనుక రూము ఇచ్చాను. కనుక ఆ కాకిలానే ఉండాలి. లేదా—ఉద్వాసం, పైగా అద్దె, నువ్వు యిచ్చిన బకాయి తిరిగి రాదు .... అని అతను చేరేనాడు తనతండ్రి అన్న మాటలూ, ఆ మాటలకు అతని నవ్వూ, వినయమూ, ఆమెకు గుర్తుకు వచ్చాయి.

"పాపం" అనుకుంది ఆమె.

"ఏమేవ్ అమ్మడూ! నాన్నగారు పిలుస్తున్నా" అన్న కేకతో, ఈ లోకంలోకి వచ్చి, తడిసిన పరికిణీ కుచ్చిళ్ళు విదిలించుకుని, "వస్తా వస్తా" అని ఇంట్లోకి వెళ్ళింది.

హాల్లో అడుగు పెట్టంగానే, దశరథరామయ్యగారు "ఏం, అమ్మడూ—తాళంలేదు" అన్నారు టూకీగా.

"వస్తే నాన్నా" అని నవ్వుకుంటూ కాత్యాయని పుస్తకాల మేటు ముందు వేసుకుని కూర్చుంది. దశరథరామయ్యగారు దినపత్రిక చేత్తో పుచ్చుకుని "కానీ" అన్నారు. కాత్యాయని తెలుగుపుస్తకం తెరుస్తూ "ఏది ఏమైనా అతని కీర్తి, పట్టు తగదు. ముమ్మాటికీ" అనుకుంది. రామయ్యగారు పేపరు చాటునుంచి "ఏలా మ్మడూ—ఏవి—అలా బెల్లంకొట్టిన రాయిలా కూర్చున్నావు—కానీ — తెలుగుపద్యం అప్పచెప్పు". అనేసి, మళ్ళా పత్రికలో నిమగ్నుడయ్యాడు. కాత్యాయని — గమ్మున తెలుగుపుస్తకం తీసి తండ్రి చేతిలో పెట్టింది.

"ఊఁ" అన్నాడు రామయ్యగారు.

"అన్న .... అన్న కమించుమన్న ...."

"ఊఁ—ఊఁ"

"అన్న కమించుమన్న—తగ దన్న ...."

"ఊఁ—ఊఁ—కానియ్."

"తగదన్నడు గా .... తగ దన్నడు గాదిద .."

పేపరుచాటున రామయ్యగారు ఉలిక్కిపడి, కుర్చీ విరిగి కుక్కిలయ్యేలా వచ్చేశాడు.

"ఓసి, వెకిలిపిల్లా ! అన్నడు గాదిద—ఏవిటే— అప్పచెప్పినావు నీ దుంప—అఘోరిస్తు" అని మళ్ళీ నవ్వారు.

తప్పు గ్రహించిన కాత్యాయని ముక్కరగొన్నట్టుగా దామని—చెయ్యి పైకెత్తింది—కానీ ముక్కర ఆ స్థానంలో లేదు. దొడ్లో తిరుగుతోంది. హృదయం— అది బాలిక కరుణకొపోయింది .... అది లేదు !

"వరేలె—లెక్కలు తియ్యి" అన్నారు రామయ్యగారు నవ్వుతూ.

వానా అవస్థలూ పడి, నాలుగు పావు గంటల్లో, ఆనాటి ప్రయివేటు ముగించుకుని, నాలుగు మెతుకులు తిని, మ్యాట్రిక్యులేషను .... ఆ రూమువైపు చూసుకుంటూ .... వెళ్ళింది. వెళ్ళిన ఓ గంటకల్లా తిరిగి వచ్చేసింది.

"అదేవిటే—అమ్మడూ— అప్పుడే వచ్చావ్. నిద్రనా వచ్చిపోతూంది ?" అంది జానకమ్మగారు కూతుర్ని.

"ఎబ్బే, లేదమ్మా. ఇవాళ ఎవరో పోయారు పాపం— అందుకని—శలవు" అంది ఆమె.

"హయ్యో పాపం ! పోనీ. ఇంట్లో కూర్చుని— చదువుకో—నే నలా మారమ్మగారింటి కెళ్ళొస్తా" అంటూ ఆవిడ వెళ్ళిపోయింది.

కాత్యాయని పుస్తకాలు అలమరలో పడేసి కుర్చీలో కూర్చుంది. కళ్ళు గిరగిరాతిరిగాయి. "రూము తాళం" అందామె మనస్సు.

కాత్యాయని నెమ్మదిగా కుర్చీలోంచి లేచి బయటకి వెళ్ళింది. ఆ రూముం అలానే విడువని ఆలోచించి, పెద్దవయ్య గది తలుపుతట్టి, ఆ రూము తాళం లాగింది "క్కా" అనుకుంది. తలుపుకి ఉంటూ ఉన్న కిటికీ వైపు నడిచింది. పై తలుపులు కాలేవ ఉన్నాయి. తలుపులు తీసి, విశాలాక్షి అమ్మ, ముని వెళ్ళమీద నిలబడి, లోపలకు చూసింది.

రూము, మధ్యలో బల్ల—మీద ఏవేవో .... గొట్టాలూ, వైర్లూ, గందరగోళంగా ఉన్న సామానూ, బ్యాటరీ సెట్టూ ...."

"రేడియో యింజనీరు గామోను !" అందామె మనస్సు.

ఇంతలో 'హస్స్' అన్న కేకతో వీధితలుపు తెగిపడింది. ఆమె తలుపుతీసి ఉత్తరాలు అంది పుచ్చుకుంది. "కిక .... ట .... ముడూ .... నాయుడూ"—నాయుడూ అనదానే .... అనుకుంటూ కేసు తాళింది. ఇంతలో [illegible]

—[illegible]



## మీ అందానికి మంచిదారి



మీ జీవిత విజయాలకు అందం అవుసరం. ఎండవేడికి యింకా యితరకారణాలవల్ల ముఖం క్రమేపి నల్లబడి, ముదిరూపువస్తుంది. గ్లోరియా అనే ద్రవముయొక్క అద్భుత సౌందర్య పోషకశక్తి మీ ముఖంలోని అసహ్యమయిన ముదిరూపును పోగొట్టి ఆకర్షణీయమయిన లేతదనాన్ని తెస్తుంది. మీ అందం దినాదినాభివృద్ధి అవడానికి నెలకు అర్ధమం కొన్నిసార్లు అయినా గ్లోరియా అనే సౌందర్యపోషక ద్రవాన్ని వాడండి. ముఖంమీద మొటిమలను వాటి మచ్చలను, ముడతలను, నమ్మకంగా పోగొట్టి ముఖాన్ని తెలుపుచేసి, కాంతిని, అందాన్ని తెచ్చును. మొదటి పూతకే మీకు ఆశ్చర్యాన్ని కలిగించే అందాన్నియిస్తుంది. ఒకసారి వాడి చూస్తే మీరెప్పుడూ విడువరు. అన్నిషాపులలో దొరకును.

జనితా ప్రొడక్ట్సు - ఏలూరు. (ఆంధ్ర)

దుర్గా షాపెప

## అందమైన షాంపూ....

## రామణీయమైన కురులు — ఈ రెండూ మీకు పామొలివ్‌లో లభించును!




పామొలివ్ షాంపూ మేలురకము కొబ్బరి నూనె చేర్పబడిన ప్రఖ్యాతిగాంచిన మిశ్రమము. అందుచేత దానిలో సమృద్ధియగు నురుగు ఆరోగ్యకరముగు కేశములను పెంపొందించు శక్తిగలది. పామొలివ్ చుండ్రును పోగొట్టి కేశములను శుభ్రపరచును. అది మీకు ఆహ్లాదకరమును చేకూర్చి, ఆరోగ్యకరముగు కేశములు పెరుగుటకు [illegible]. అధిక భారత స్త్రీలు తమ శిరోజములు మనోహరముగా నిగనిగలాడుచు -[illegible] మృదువుగా నుండుటచే పామొలివ్‌కు ప్రాముఖ్యత నిత్తురు.

పామొలివ్ యొక్క సమృద్ధియగు నురుగు పొడుగాటి కేశములకు అందము చేకూర్చును

# బంగారు తండ్రి

8—వ పేజీ తరువాయి

లాడింది. ఆమె అటు చూసింది. అతను వస్తున్నాడు.

అతను నికార్సయిన పెద్దమనిషిలా ఆమెకేసి ఒక్కగా నొక్కసారి చూసి, తన రూముకు వెళ్ళిపోయాడు. కాత్యాయిని చేతిలో ఉత్తరాలకేసి చూసుకుని 'హ్రే' అని నాలిక కరుచుకుంది.

"మ్చా—అతనే వస్తాడు ఉత్తరాలు కావలిస్తే" అం దామె మనస్సు. కాత్యాయిని ఆ ఉత్తరాల్ని సావిట్లో టేబులుమీద పెట్టి కుర్చీలో కూర్చుని అతని రూము వైపు చూడసాగింది. ఓ రెండు నిముషాలు సాగేసరికల్లా ఆ రూముతలుపులు తెరుచుకున్నాయి. అతను ఇవతలకు వచ్చి, వీధి తలుపు గడియవేసి, ఇంటిగలవా రింటివైపు వచ్చాడు. కాత్యాయిని అతన్ని చూడనట్టు పటిమ్మా ముఖం పేపరుచాటున వేసుకుంది.

"అమ్మడుగారూ" అన్నా డతను.

కాత్యాయిని పేపరు టేబులుమీద పడేసి, ఇక తల కొచ్చి, "నా .... నాపేరు అమ్మడూ, ముక్కు తిమ్మడూ అని మీ కెవరు చెప్పారు ?" అంది — ఆ పేరు నచ్చక. అతను తల గోక్కున్నాడు. "అదీ దినపత్రికలో మీ పేరు అలా అని పడిందిలెండి. అందుకని పిల్చాను .... అసలు పేరు శలవివ్వండి" అన్నాడు తను నవ్వుతూ.

"కాత్యాయిని" అందామె పైటచెంగు నవులుస్తూ.

"ఉమా, కాత్యాయినీ, గౌరీ ...." అనుకున్నాడు అతను మనస్సులో. వెనువెంట ...' 'కాత్యాయిని ... మంచిపేరు. చాలా బావుంది" అన్నాడు. ఆమె సిగ్గు అభినయించలేక, దగ్గిరగా ఉన్న స్తంభాన్ని పట్టుకుని ఊగిసలాడింది.

"చూడండి" అన్నా డతను.

"చూశాను" అం దామె.

"అది కాదు—పంచదార—కొంచెం కావాలి .... ఉంటే ఇస్తారూ .... శొంఘ్రం" అన్నా డతను.

"లేకపోతే ?"

"ఫరవాలేదు .... మొహమాటపడకండి. డబ్బా దులిపితే కొంచమయినా వస్తుంది. చీమలున్నా ఫరవాలేదు....ఆ పంచదార—ఓ గ్లాసులో వేసి, ఏమనుకోకుండా ఆ గ్లాసులో కొంచెం నీళ్ళు పోసి ఇస్తారూ..." అన్నాడతను గుక్కతిప్పుకోకుండా. కాత్యాయిని మారు మాట్లాడకుండా లోపలికెళ్ళి పంచదార నీళ్లతో గ్లాసు పట్టుకొచ్చి అతనికి అందిస్తూ "ఎందుకండీ" అంది. అతను నవ్వాడు.

"మేహశాంతి — తరుణోపాయం" అన్నాడు అతను ఆ పానకం తాగుతూ. కాత్యాయిని కా పదాల అర్థం తెలీలేదు. గ్లాసు అందిస్తూ అతను నవ్వి, "వాటి అర్థం అడక్కండి. నాకూ తెలీదు. మా బామ్మ వారాని కోసారి అలా త్రాగమంది." అని చెప్పి వెళ్లిపోయాడు. కాత్యాయిని చిన్నగా నవ్వుకుంటూ కుర్చీలో కూర్చుంది. టేబిలు మీద ఉత్తరాలు కనిపించాయి. "పోన్లే పాపమ్ ఇచ్చి రావోయ్ !" అం దామె మనస్సు. కాత్యాయిని వాటిని చేత్తో పుచ్చుకుని, అతని రూము

పైకి వెళ్ళి, వేసున్న తలుపును తట్టింది. నెమ్మదానంగా తలుపులు తెరుచుకున్నాయి. గది మధ్యలో బాసమీద కూర్చుని రేడియో తయారుచేస్తున్న అతను గమ్మున లేచి, తలకి తగిలించుకున్నది లాగి పారేసి, "రండి, రండి, అలా కూర్చోండి" అన్నాడు. ఆమె కుర్చీలో కూర్చుంది.

"చూద్దామని వచ్చారా" అన్నాడు తను నవ్వుతూ.

కాత్యాయిని, చిరునవ్వును దాచుకుంటూ, "లే... లేదండి. ఉత్తరాలు వచ్చాయి. ఇవిగో ...." అంటూ వాటిని అతనికి అందిచ్చింది. అతను అంది పుచ్చుకుని చదువుకున్నాడు.

"రేడియో చేస్తున్నా రనుకుంటాను" అం దామె. అతను నవ్వేసి "మరే .... ఆహ .... ప్చ్. ఏదో .... హాబీలెండి, వింటారా .... పాట వస్తోంది" అంటూ తన తల నున్నది తీశాడు. కాత్యాయిని ఆ వస్తువు కేసి భయంగా చూస్తూ, "పాట వినాలంటే అది నెత్తిన పెట్టుకోవా లేప్పి ?" అంది. అతను మరోసారి నవ్వి "భయపడకండి, దీన్ని హెడ్ ఫోన్ అంటారు. ఇలా తలకు పెట్టుకోడవే" అంటూ లేచాడు. కాత్యాయిని తత్తరపడుతూ, "ఎబ్బే ఇలా ఇవ్వండి. నేను పెట్టుకుంటాను" అంది. దాన్ని అతను ఆమెకు అందించి, మరోసారి రేడియో అమరికను సరిచేశాడు. ఓ రెండుంపావు నిముషాలు గడిచాయి.

"వినబడుతోందా ?" అన్నా డతను.

కాత్యాయిని నవ్వుతూ "బడుతోందిగానీ, ఇదిలా నెత్తినపెట్టుకునే, వినాలా, మీ రేడియో" అంది. అతనుకూడా ఆ నవ్వుకు వంతపాడుతూ "ఎబ్బేలేదు—లేదు—రేపటెల్లుండి దీని శృతి మించుతుంది" అన్నాడు.

"మించి— రాగాన్న పడుతుందన్నమాట" అం దామె నవ్వుతూ.

పాట అయిపోంగానే కాత్యాయిని "రేడియో" అతనికి ఇచ్చేస్తూ, "నా పేరు అడిగి తెలుసుకున్నారు గానీ ...." అంది. "హో" అన్నా డతను నవ్వుకి నాందిగా.

"నాపేరు చి. ఎస్. ప్రసాదరావు."

"యన్నంటే ?"

అతను చెప్పాడు.

"చి అంటే ?"

"చిరంజీవి లెండి. చాలాకాలం బతకాలని ఊహ. అందుకు ఆపేరు తగిలించుకున్నాను." అన్నా డతను చొక్కా కాలరు సర్దుకుంటూ. కాత్యాయిని నవ్వు నాపుకోడానికి ప్రయత్నించి ఓడిపోయింది. ఆనక తల గోక్కుంటూ, "మీ పేరు ఎక్కడో విన్నట్టు గుర్తుంది" అంది. ప్రసాదరావు మడిచేసిన కాలరు నిలపెట్టి, సరిచేశాడు. "ఓహ్ ! కథలు చదివే వాళ్ళందరూ నా పేరు వినిఉండాల్సిందే" అన్నాడు. ఆమె పైటచెంగు చూపుడువేలుకి చుట్టింది.

"అదీ. మీ కథలన్నీ చదువుతాను సుమండి" అంది నవ్వుతూ. ప్రసాదరావులో హుషారు ఎక్కువయ్యి, లేచి నించుని, మళ్ళీ కూర్చుంటూ "ఎలా ఉంటాయి మీకు?" అన్నాడు.

"ఏడిసినట్టుంటాయి !"

"ఆ ...." అన్నా డతను నీళ్ళు కారుతూ.

"అయినా వాటిలో ఓ విశేషం ఉంది."

"ఏమ్టది ? వినవచ్చునా ?"


"ఎబ్బే"—అంటూ ఆమె కిలకిలా నవ్వింది. అతనూ తన నవ్వుని కలిపాడు. ఇంతలో "అమ్మడూ" అన్న కేక వీధి తలుపు కుదిపింది. "వచ్చే, వచ్చే" అంటూ కాత్యాయిని రివ్వున పరుగెత్తింది.

* * *

ముందుగదిలో కూర్చుని, పాత పత్రికలన్నీ మేటుగా వేసుకుని, అతని రచనల నన్నీ ఏరి, పొడుగుగా పోసి, ఆనక పుస్తకంగా కుట్టి, ఒళ్ళో పెట్టుకుని, నవ్వి, నవ్వుకుని, జడ ముందుకు వేసుకుని, గిరగి రాడించింది. వెనువెంట "హా(రే— తలలో సంపంగి లే" దనుకుంది. "ఎక్కడ— పోయిందీ, ఒహవేళ అతని రూములో పడిందేమో! ఏమో ! అమ్మో" అనుకుంటూ గది దాటి అరుగు మీదకొచ్చి అతని రూమువంక చూసింది. ఆ రూము కిటికీలోంచి అతని చెయ్యీ, చేతిలో పువ్వూ కనుపించాయి. వెంటనే మాయమయ్యాయి. ప్రసాదరావు రివ్వున పువ్వుతోసహా వచ్చి, గది ఇవతల నించున్నాడు. "నా సంపెంగిపువ్వు — నా కిచ్చెయ్యండి" అన్నట్టు ఆమె అతనికేసి చూసింది. అతను ఆ పువ్వులోంచి ఓ రేకు తుంపి, కళ్ళ నద్దుకుని క్రాపులో పెట్టుకుని, పువ్వు తిరిగి ఆమెకు ఇచ్చేసి, రూములోకి వెళ్ళిపోయాడు.

"హమ్మ పిల్లాడా ! బంగారు తండ్రివీ, బాబాలకొండవీ అనుకున్నాను—గడుగ్గాయివన్నమాట" అనుకుం దామె ముక్కుమీద వేలేసుకుంటూ.

* * *

JWT-AM-1425

కుష్టు సమస్త మేహ వ్యాధులకు

బొల్లి

మొదటి నెలలో 40% నివారణ!!!
10% నివారణ!!

లెప్సీన్ అమోఘ ఔషధము!!!

వివరములకు గ్రంధే రఘురామ గుప్త

అమర జ్యోతి ప్రొడక్ట్స్ మార్కాపురం. కర్నూలు జిల్లా



మీ ఎలెక్షను ఉపన్యాసములను

మారుమ్రోగేలా చేయుటకు

క్లియర్‌టోన్


లౌడ్‌స్పీకరు సిస్టమును

ఉపయోగించండి !



మీ ఎలెక్షను ప్రచారములకు, సభాసమ్మేళనములకు ఉపయోగించే క్లియర్‌టోన్ లౌడ్‌స్పీకర్సు ఉపకరణములను ఎంచుకొంటే, మీ ఉపన్యాసము సభలో నాలుగు మూలలా స్పష్టముగా వినపడుతుంది. ఈ ఉపకరణములు 18, 25, 32 మరియు 40 వాట్టులవి, 230 వోల్టుల ఎసి లేక 6 వోల్టుల బ్యాటరీమీద పనిచేసేవి లభిస్తున్నాయి. ఇంకా 230 వోల్టుల ఎసి కరెంటు మీద పనిచేసే, 45 మరియు 70 వాట్టులవి కూడ ఉన్నాయి.

పూర్తియైన సెట్టు,
ఆంప్లిఫైయర్,
రెండు లౌడ్‌స్పీకర్లు,
స్టాండుతో ఒక మైక్రోఫోను
ధర రు. 572·00 నుండి
రు. 1,075·00 వరకు



మీ దగ్గరలోనున్న నేషనల్-ఎకో లేక క్లియర్‌టోన్ డీలరును కలుసుకోండి లేక నేరుగా యీ ఎడ్రసుకు వ్రాయండి:

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్

బొంబాయి • కలకత్తా • మద్రాసు • బెంగుళూరు • ఢిల్లీ • పాట్నా • సికిందరాబాదు

IWT/GRA-3169


# బంగారు తండ్రి

ఆ మర్నాడు అతను లేచేవేళకన్నా ముందు లేచి, వేపపుల్ల నోట్లో పెట్టుకుని కూర్చుంది ఆమె. ఓ రెండు మూడు నిముషాలు పోయాక అతని తలుపులు తెరుచుకున్నాయి. ఆమెకళ్ళు గిరగిర లాడాయి. అంతకంటె ముందు "అమ్మడూ" అన్న కేక వినిపించింది. 'ఎవరా అమ్మడూ' అని విసుక్కుంటూ ఆమె ప్రక్కకి చూసింది. పక్కింటి బామ్మగారు లివ్వున వచ్చి, "అమ్మడూ, రాత్రనగా మెడనరం పట్టింది. కాస్త మంత్రం వేసిపెడుదూ —చచ్చి నీకడుపున పుడతా .... హబ్బ—ఏం, జానకమ్మా, ఏంచేస్తున్నావూ ...." అంటూ వంటింట్లోకి దూరింది. కాత్యాయిని కసిగా ఆవిడకేసి చూసి, ముఖం కడుక్కుని, వచ్చి మంత్రం వేసి, ఆవిణ్ణి సాగనంపి, "హబ్బా! పాడు మంత్రం. మెడలోతు చన్నీళ్ళల్లో నించుని నేరకపోయి నేర్చుకున్నా బాబూ," అని విసుక్కుంది. వంటింట్లో జానికమ్మగారి కా మాట వినపడి, "హయ్యో! పిల్లా— మంత్రాలూ, అవీ అదృష్టం వుంటే కాని రావమ్మా—అలా అనకూడదు" అంది. 'కామోసు' అనుకుంది కాత్యాయిని, నూతివైపు చూస్తూ.

* * *

ఓ నాలుగు రోజులు గడిచాయో లేదో, ఐదోనాటి కల్లా అతను స్నానానికి రాలేదు. పావుగంటసేపు చూస్తూ ఆలోచించినా, ఆమెకు కారణం అంతు పట్టలేదు. చాలాసార్లు బుర్ర గోక్కుంది. ప్చ— చూపుడువేలు కొరుక్కుంది—ప్చ ప్చ. ఆరోనాడు రివాజైన సమయానికి ఆమె అతనికోసం చూస్తుండేవేళ, "అమ్మడూ—పాపం" అంటూ జానకమ్మగారు కూతుర్ని సమీపించింది. "పాపం— అమ్మడూ ఏమిటి" అంది కాత్యాయిని అర్థంకాక. జానకమ్మగారు ఫక్కున నవ్వి, "అది కాదే .... పాపం .... ముందుగదిలో అబ్బాయి లేడూ .... అరే .... అలా చూస్తావేమిటి ? .... ఆ కుర్రాడికి మెడ యిరుకుపట్టిందట — నిన్ననల్లా మొండిగా తిరిగాడుట. రాత్రి సలపరంకూడా తగిలిందట. పాపం—కాస్త విసుక్కోకుండా మంత్రంవేసి పెడుదూ .... ఊ .... ఇదిగో అట్లకాడ .... నాకు అవతల ఎసరుకాగిపోతోంది .... అతనలా వస్తున్నాడు" అనేసి, వంటింట్లోకి వెళ్ళిపోయింది. కాత్యాయిని గుండె వేగంగా కొట్టుకుంది. ఆనందంతో పెదిమలు వణకాయి. చేతిలో ఉన్న అట్లకాడకేసి చూసుకుంది. అది పూలమాలగా మారినట్లు కనుపించింది. ఇంతలో అలా వచ్చిన అతను ఆమెస్థితిని మార్చడానికి గట్టిగా దగ్గాడు. కాత్యాయిని సీతాదేవిలా—అతన్ని సమీపించింది. ప్రసాదరావు ఆమెచేతిలో అట్లకాడకేసి చూస్తూ, "అది ఎందుకు" అన్నాడు. ఆమె నవ్వును దాచుకుంటూ, "మాట్లాడకూడదు. మెడ వంచండి" అంది.

"మెడమీద పొడవడానికా ? మా అమ్మా నాన్నలకు నే నొక్కణ్ణే కొడుకును. బహు కుటుంబీకుణ్ణి" అన్నా డతను. ఆమెకేసి 'చిలిపి' గా చూస్తూ

"మీ పేరు ?"

"ఎందుకు ?"

"ఆడకూడదు. చెప్పాలి. మంత్రం పట్టి వ్వదు."

"అహా—ఫలానా"

"ఏం చదివారు"

"యుస్సెల్సీ తప్పాను."

ఆశ్చర్యంతో ఆమె చేతిలో ఉన్నఅట్లకాడ అతని మెడ ముద్దుపెట్టుకుంది. "బా(బే" అన్నా డతను.

"ఉస్స్ ! అబద్ధం ఆడరాదు."

"నా కది హాబీ !"

"అయితే మంత్రం పట్టివ్వదు. రేపీపాటికి మెడ గమ్మున విరిగి ఊర్కుంటుంది."

"అహ !—అయితే మీ అట్లకాడతో— బీకావ్ అని చెప్పండి" అంటూ అతను తల వంచాడు. మంత్రం పూర్తయినతర్వాత "సాయంత్రం, రేపు ఉదయం—మొత్తం మూడు మంత్రాలు—ఉల్ఫా కాదు. ఛార్జీ అవుతుంది." అందామె అట్లకాడ గిరున తిప్పుతూ.

"హబ్బో! ఛార్జీవే. ఎంత, ఎప్పుడు, ఎవరికి కట్టాలి" అన్నా డతను నవ్వి, నవ్వబోయి, మెడ నెప్పివల్ల ఆగిపోతూ.

"నాకే కట్టాలి సమయంవచ్చినప్పుడు" అందామె అట్లకాడ పొట్లపొడుమైపు విసిరేస్తూ.

* * *

కీలకం కనిపెట్టిన రాజారావు, కాళ్ళూ, కీళ్ళూ, మెడ వారానికి ఓభాగం చొప్పున వంతులు వంతులుగా యిరుకుపట్టడం నేర్చుకున్నాయి. ముండమోపుకల శరీరంమాత్రం పది పది హేనురోజుల కోసారి జబ్బుపడడం నేర్చుకుంది. స్వతహాగా పరోపకారి అయిన జానికమ్మగారు, అపన రానికి ఆదుకోడం చూసి, అతని కాళ్ళూ గట్రా మరీ విజృంభించాయి.

దశరథరామయ్యగారు ఈవిషయం క్రీగంట చూసి, చూసి, కన్ను నెప్పెట్టి, అనక తన పుస్త కాలకొట్టు ఓ నాల్రోజులు మూసేసి, తీరు బడిగా కూర్చుని మరీ చూశాడు. ఇక చూడలేక, ఒకనాడు భార్యని కేకేసి కూకలేసేపద్ధతిలో "జానే జానీ, ఆ పిల్లాడికి ఇటీవల మరీ ఒళ్ళంతా యిరుకుపట్టుతోందిటగా. ఏష్టది. పోనీ పట్టిం చనుకో. నువ్వు అతనికి ఆ వెట్టి చాకిరీ ఏవిటే, పోనీ, వేశావయ్యా. నీ వెనకాల అమ్మడెందుకూ. అ... ఏవిటిది, నాకేం నచ్చలేదు !" అన్నాడు. జాన కమ్మగారు ఫక్కున నవ్వి, ఆపైన చిన్నగా నవ్వి, దాని కారణం భర్త చెవులో చెప్పింది. రామయ్య గారు అంతా విని, చప్పగా నవ్వేశాడు. నవ్వు అయి పోయాక, "ఓసి, పిచ్చిదానా, అతను బ్రహ్మచారి కాదే!" అన్నాడు.

"ఆ ! ఆ !" అందామె భర్త నోట్లోపెట్ట బోయిన తమలపాకులు తననోట్లో పెట్టు కుంటూ.

"ఆ—ఆ !" అన్నా డాయన అది చూస్తూ.

ఇదంతా చాటునుంచి విన్న కాత్యాయిని పరు గున తన రూముకు వెళ్ళి, మంచంమీద పడుకుని వలవల ఏడ్చింది.

* * *

మరో నాలుగురోజులు పోయేసరికల్లా, కార్య క్రమం తెలిసిన అతని మెడ తెల్లవారుతూనే గమ్మున యిరుకుపట్టి కూర్చుంది. ప్రసాద రావు నవ్వుకుంటూ మెడపుచ్చుకుని, జానకమ్మ గారిదగ్గరికి వెళ్ళి తను వచ్చిన కారణం చెప్పాడు. కానీ, ఈసారి ఆవిడ లోగడపద్ధతుల్లో చిరు నవ్వు నవ్వలేదు, సరికదా ఉలకలేదుకూడా. ముఖం ధుండాయించుకుంటూ, "ఈ వీధిచివర చాకలాడు ఒకడున్నాడు. అతన్ని వెళ్ళి అడుగు మాటకుముందు ఒళ్ళంతా యిరుకుపట్టడం, బెణకడపూనూ—వేళాకోళమా, వెక్కిరింతా" అనేసి లోపలకు వెళ్ళిపోయింది. ఆ మాటతో అతని మెడ నిజంగానే బెణికింది. "హబ్బా" అనుకుని రూముకేసి నడిచాడు.

* * *

రూముకి నడిచినవాడు ఈవిషయం ఆలో చిస్తూ కూర్చున్నాడు. ఓ వారం గిరున తిరి గొచ్చినా అంతుపట్టలేదు. "జానికమ్మగారు సుముఖి కాలేదు, కాత్యాయిని దుర్ముఖి కాదు" అనుకున్నాడు. ఒంటిమీద చెయ్వేసుకుని చూసు కున్నాడు. ప్స్—ఒళ్ళు చల్లగా ఉంది. బుర్ర గోక్కున్నాడు. ఊహలు పొడుచుకురాలేదు.

కాలేజీనుంచి వస్తూ వాళ్ళ గుమ్మంముందు కళ్ళు తిరిగి పడిపోతే బావుణ్ణనుకున్నాడు. కళ్ళు తిరగలేదు. తిరిగినవాడు ఎలాపడతాడో తెలీలేదు. ప్స్ —ప్స్. లాభంలే దనుకున్నాడు. మరో రెండ్రో జులు కాలేజీకి శలవుపెట్టి ఆలోచించాడు. రూములో పదేపదే పచార్లు చేశాడు. "ఛఫ్—వెంటనే అంప కంపాలతో జ్వరం వచ్చితీరాలి" అనుకున్నాడు. "ఒళ్ళు వేడెక్కాలన్నమాట. వేడి వేడి" అని మనన చేసుకుని గదంతా పరకాయించి చూశాడు. ఓ మూలగా ఉన్న 'స్టౌ' ఫక్కున నవ్వింది. ప్రసాద రావు ఎగిరి గంతువేసి "హ్యాడ్డీ" అని అరుస్తూ స్టౌ వెలిగించాడు. భగ్గుమని మంట వచ్చింది. ముఖం దానిమీద పెట్టుకున్నాడు. మంట తాకి డికి 'హబ్బ' అనుకున్నాడు. ముఖం వేడెక్కింది. "రైట్—ఇక అంపకంపాలతో ఉష్ణం వచ్చేసి నట్టే అనుకుని, కిటికీతలుపులు ఓరగా తెరిచి చూశాడు. దశరథరామయ్యగారు అరుగుమీద కూర్చుని పేపరు చదువుకుంటున్నాడు. రైట్ అనుకుని, మూల్గు ప్రారంభించాడు.

"హా—హ్హా—హ్హాబ్బా .... హుయ్యోవ్స్."

అరుగుమీద దశరథరామయ్యగారి పేపరూ, వంటింట్లో జానకమ్మగారి (చేతిలో) గరిటా నట్టింట్లో కాత్యాయిని (చేతిలో) జడా ఎగిరి పడ్డాయి. రామయ్యగారు పేపర్ని వదిలేసి, వంటిం టితో సంప్రతించాడు. "నాకేం తెలీదు. మీరేగా వెళ్ళొద్దన్నదీ, కావాల్సొస్తే మీరెళ్ళి చూడండి" అంది ఇల్లాలు.

"ఛప్—చూద్దాంరా" అని, గద్దించి, బయ ల్దేరి,బయల్దేరదీశాడు. కిటికీగుండా చూసిన ప్రసాదరావు ఆఖరిసారిగా నుదురూ, ముఖం, చేతులూ, వేడి చేసుకుని, ఒంటినిండా దుప్పటి కప్పుకుని రెడీగా కూర్చున్నాడు. మరో రెండు నిముషాల్లో తలుపు చప్పుడయింది. ప్రసాదరావు ఎగిరి గంతేసి, మరోసారి ముఖం వేడిచేసుకుని 'ఊ' అని మూల్గుతూ తలుపు తెరిచాడు. తీస్తూనే "ఎబ్బే! జ్వ—జ్వరవండి. అంతే" అన్నాడు. 'అలాగా' అంటూ రామయ్యగారు అతని నుదురు ముట్టుకుని, "హబ్బా—పెనంలా కాలుతోందే" అన్నాడు. "కాలి కేంచేస్తుందీ" అనుకున్న ప్రసాద రావు కృతజ్ఞతా పూర్వకంగా స్టౌకేసి చూసి, అదింకా వెలుగుతూ ఉండడం చూసి, నాలి క్కరుచుకుని "హబ్బా" అన్నాడు బాధగా. జానికమ్మగారు తత్తర పడుతూ అతని నుదురు పట్టుకుని చూసి, "అవునుస్మండీ—పెనంలా కాలుతోంది. ఎప్పట్నుం చోయ్ జ్వరం ? కాస్త మాకు చెప్పకూడదూ...." అంది. రామయ్యగారు బుర్ర గోక్కుని, 'ఒళ్ళూ గట్రా నెప్పికూడా వుందా, లేక వుత్తి జ్వర వేనా" అన్నాడు. ప్రసాదరావు ఏవంటే, ఏం తప్పో అని తల తాటించాడు. "అయితే—నే నెళ్ళి మాత్ర పట్టుకొస్తా. కాస్త కాఫీ పెట్టవే" అంటూ ఆయన నడిచాడు—గదవతలకి, ఎందు కైనా మంచిదని తలిచి, "నేనే కాఫీ పెట్టు కుందావని స్టౌ రాజేశాను" అన్నాడు ప్రసాదరావు జనాంతికంగా. "పాపం" అంటూ జానకమ్మ గారు వాపోతూ మరోసారి అతని నుదురుమీద చెయ్యి వెయ్యపోయింది. రానున్న ఆపద గ్రహించి "ఫర్లేదండి" అంటూ ప్రసాదరావు వెనక్కి రెండడుగులు వేశాడు. కానీ ఫలితం లేకపోయింది.

"హర్రే, ఏదీ, ఛళ్ళు బోండాం అయిపోయిం దేవిటి" అంటూ జానకమ్మగారు అతని నుదురు మీద చెయ్యి టకటక — తిరగమరగేసి చూసింది. 'చల్లారక ఏవవుతుందీ" అనుకున్నాడు ప్రసాదరావు ఏడుపుముఖం పెట్టి "ఇక ఆటకట్టు లాభంలేదు. కాండలో పడాలి" అని ఆలోచించి ప్రారంభించాడు.

"మరీ—మరండీ. నిన్న—నిన్నే—మా నాన్నగారి దగ్గిర్నించో ఉత్తరం వచ్చింది. అప్పట్నుంచీ మనసు అదోలా ఉందండీ" అన్నాడు.

"హో—హో—ఆ—మీవాళ్ళంతాక్షేమమేనా" అంది జానకమ్మగారు గమ్మున. ప్రసాదరావునవ్వేశాడు.

"అబ్బెబ్బే—అదికాదు. మరీ—మరండీ—మరీ నా విషయం ...."

"నీవు ఇక్కడికెందుకొచ్చావ్?" పిచ్చాసుపత్రి చూడటానికి వెళ్ళిన పెద్దమనిషి ఒక రోగిని అడిగాడు.

"ఏముందీ! జనానికి పిచ్చెక్కిందని నే నన్నాను. నాకు పిచ్చెక్కిందని వాళ్ళన్నారు."

"అంటే...?"

"వాళ్ళమాటే నెగ్గింది."

కె. జి. రావు (మద్రాసు)

"నీ విషయమంటే—అమ్మడూ—కాస్త కుంపటి మీద నీళ్లల్లో కాఫీపొడేసి, దించిపెట్టు. ఏం .... ఆ .... ఏమన్నావ్—నీ విషయమా .... అంటే ...." అంది జానకమ్మగారు స్థిమితంగా కూర్చుంటూ.

"అదికాదండీ! నాకు—అదే — నాకు ఈ యేడు పెళ్లిచేస్తారట. మా నాన్నగారో పిల్లని చూశారు. ఆపిల్ల నాకు నచ్చలేదు ......

" .... ఆ .... ఆ .... నీకు అయితే పెళ్లి కాలేదూ .... మరి ఆయనతో అలా చెప్పావన్నారు ...." అందావిడ ఆశ్చర్యాన్ని కక్కేస్తూ.

"అదా .... మరండి. అలా చెప్తే గానీ, పట్నాల్లో రూములు దొరకవుకదండీ — అందుకు."

"సొన్లే .... " అందావిడ స్థిమితంగా.

"ఆ సంగతే—రాశానండీ. అయితే నీకు నచ్చిన పిల్లని చూసుకుని రాయి. వారంరోజులు గడువు లేకపోతే నేను ఎంచిన పిల్లను చేసుకోవాలి అమటాని మా నాన్నగా(రాశారండి. అదీ సం....గ ...తి" అంటూ ఆగాడు.

"ఊ—అయితే మరి మంచిదిగా, నువ్వు ఓ మంచి పిల్లను ఏరుకుని, మీ నాన్నగారికి రాయి" అందావిడ అతనివంక పరీక్షగా చూస్తూ. ప్రసాదరావు సిగ్గుతో కుదించుకుపోయి, అందుబాట్లో ఉన్న దువ్వటే దారంపోగులు పీకి, పోగు పొయ్యడం ప్రారంభించాడు.

ఇంతలో రామయ్యగారు అదరా బాదరా వచ్చి, మాత్ర అతని చేతికిచ్చి "ఊ కాఫీ ఏదీ" అన్నాడు. ప్రసాదరావు మాత్ర చక్కగా జేబులో వడేసుకున్నాడు. ఆశ్చర్యంతో రామయ్యగారి కనుబొమ్మలు పైకి ఎగిరాయి. గమ్మున అతని నుదురుమీద చెయ్యివేసి చూశాడు. ఈసారి కనుబొమ్మలు ఇంకా పైకి వెళ్లి — క్రాపులో కూర్చున్నాయి. జానకమ్మగారు సాఫీగా నవ్వి విషయమంతా

# బంగారు తండ్రి

పూసలుపూసలుగా భర్తకు అందిచ్చింది. దశరథ రామయ్యగారు ఆ పూసలన్నీ గుచ్చి చూస్తే అది 'కల్యాణహారం' లా కనుపించింది. 'ఆహా' అని తల తాటించాడు. జానకమ్మగారు లేచి, "ఇప్పుడే వస్తానాయినా" అంటూ వెళ్లిపోయింది. మిగిలిపోయిన రామయ్యగారికి లోకంలో ఆడపిల్లల తలిదండ్రులు కట్నాలూ గట్రా ఇవ్వలేక పడే గాథ సినిమాలా కళ్లకి కనిపించింది. తల ఎత్తి ప్రసాదరావువంక చూశాడు. ఆసరికి ప్రసాదరావు తుంపిన దారంముక్కలన్నీ బంగముట్టి, కొన్నిను బంతిలా తయారుచేసి, ఊహ మురిసిపోతున్నాడు. రామయ్యగారు హుందాగా, గాలి పీల్చి వదిలేశాడు.

"హ్హా— అయితే అంతమాత్రానికే జ్వరం తెప్పించుకోవాలటోయ్" అన్నాడు. ఆ మాటతో ప్రసాదరావు కొయ్యబారిపోయి "ఎబ్బె. తెప్పించుకోలేదండీ! ఆ—అదే—వచ్చింది" అన్నాడు.

"అదేలేవోయ్" అన్నా డాయన నవ్వుతూ. ఆపైన "ఊ—పోనీ. ఎలాటి పిల్ల కావాలో, కట్నం ఎంత కావాలో చెప్పు. నా ఎరిక నేమైనా ఉంటే చూస్తా" అనేసి చూశాడు. ప్రసాదరావు సిగ్గుతో చేతిలో దారపుండ పోట్లో పెట్టుకోపోయి, పట్టక వదిలేశాడు. అందాకా వేచివున్న జానికమ్మగారు గమ్మున వస్తూ. "ఊ—చెప్పవోయ్" అంటూ కూర్చుంది.

"మా నాన్న — ఇప్పు డాయన లేరనుకోండి .."

"అదేవిటి" అన్నారు దంపతులు.

"అవునండి. మా నాన్నగారు పోయి చాలా కాలమయ్యింది. నెల్లూర్లో మా అమ్మగారు ఉంటున్నారు. మాకు బోలెడు ఆస్తి, అవీ ఉన్నాయి. ఈ ఏడు నాకు పెళ్లిచేసితీరాలని మా అమ్మగారు పట్టుబట్టారు. నా ఇష్టంవున్న పిల్లని ఎన్నుకోమన్నారు ...." అని గుక్కతిప్పుకోకుండా అనేసి ఇద్దరివంకా చూశాడు. రామయ్యదంపతులు ఒకళ్లముఖం లొకళ్లు చూసుకున్నారు.

"అందుకని, మా అమ్మగారు రేపు—అవి— రేపులే దెల్లుండి వస్తున్నారు" అని చూశాడు. ముందు చూపుతో.

"నిజమే ?" అంది జానకమ్మగారు.

"మరేనండీ. మీరు ఒప్పుకుంటారో .... లే.. లే.

"భలేవాడివయ్యా—ఏవిటి" అంది ఆవిడ.

"రేపొ వస్తుంటా" అన్నా డాయన.

'మా పిల్లదానికూడా ఈ యేడే చేసేద్దామనుకున్నాం. వదినగారు రానీ" అంది జానికమ్మగారు పరసలు కలిపి, భర్తకేసి చూస్తూ. రామయ్యగారు హుందాగా తల పంకించి, "అయితే అమ్మాయి నీకు ......

" .... ఇష్టమే .... లే .... నండి" అన్నాడు తను సిగ్గుగా.

"అమ్మా! కాఫీ" అంది గుమ్మం.

"ఆ—ఆ—దా అమ్మడూ" అంది ఆవిడ.

అమ్మడు రాలేదు.

"మా యింటికి రావోయ్. కాఫీ తాగుదాం పద" అన్నారు రామయ్యగారు. తలుపుచాటున వింటున్న అంతా విన్న కాత్యాయిని గమ్మున ఇంట్లోకి పరిగెత్తి ఆనందంతో రేడియో పెట్టింది.

.... టి అబ్బాయి బంగారు తండ్రి—డీ—డీ" అంది రేడియో.

"కాదు. పక్క రూములో అబ్బాయి—బంగారు తండ్రి" అని పాడబోయి లోపలకు వస్తున్న అబ్బాయిని చూసి మరో గదిలోకి పరిగెత్తింది. ★


ఓం : తత్ : సత్ :



## సుఖ జీవిత సేవ

"సిద్ధ ఔషధ మహిమ"

సిద్ధుల సాటిలేని మహిమకు ఒక తార్కాణము

## కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

## "మేల్ మాయిల్ మందు"

(Regd.)

దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి

నల్లరంగు, ఎఱ్ఱరంగు పొడలు, దద్దులు, పోట్లు, గజ్జి, (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమ్మర్లు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పుపడి బొబ్బలుగలిగిన తెలియకుండుట, దుర్ నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి(వేళ్లు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదమునందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలు చేతులు (వేళ్ళు తగ్గుట, ముక్కు సొట్ట పడుట, చూచుటకు విసుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి ఉత్తమ నివారిణి.

1 మండలం నూనె, లేహ్యము 8 oz శ్రీ పరమాత్మ స్నాన తైలం తపాల ఖర్చులతో రు. 12.

పూర్తి వివరములకు వ్రాయండి :

సిద్ధ డాక్టర్ K. T. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు,

5/22, మేల్‌మాయిల్ P.O. (N. A. Dt.)